A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 138 మంగళవారం డిసెంబర్ 12- 2023 పేజీలు 4. వేల :4 /




# 100 కోట్లతో అడ్వకేట్ వెల్ఫేర్ స్కీమ్. సీఎం జగన్

## -వైఎస్సార్ లా నేస్తం రెండో విడతలో 2,807 యువ న్యాయవాదులకు రూ. 8 కోట్లు ఆర్థిక సాయం.

## -బటన్ నొక్కి ఒక్కొక్కరి ఖాతాల్లో రూ. 30 వేల చొప్పున జమ చేసిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 11:
వైఎస్సార్ లా నేస్తం రెండో విడతలో 2,807 యువ న్యాయవాదులకు రూ. 8 కోట్ల ఆర్థిక సాయం సీఎం జగన్ విడుదల చేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన వైయస్సార్ లా నేస్తం రెండో విడత నిధులను నేరుగా బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ 'వరుసగా నాలుగు సంవత్సరాలుగా వైయస్సార్ లా నేస్తం అనే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ వస్తున్నాం. లా పూర్తి చేసుకొని తమ వృత్తిలో తాము నిలబడేందుకు, ఆ నిలబడే సమయంలో వారికి ప్రోత్సాహకంగా ఉండేందుకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తర్వాత మూడేళ్లపాటు సంవత్సరానికి రూ.60 వేలు అంటే నెలకు రూ.5 వేల చొప్పున మూడేళ్లకు రూ.లక్షా 80 వేలు ఇస్తున్నాం. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా వారికి తోడుగా ఉంటున్నాం.' అని సీఎం జగన్ పేర్కొన్నారు. **మిగతాది 2లో...**



## వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 11:
వైకాపాకు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. వైకాపా సభ్యత్వానికీ రాజీనామా ఆయన చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసిన ఆర్కే. స్పీకర్ కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేశారు. మంగళగిరి వైకాపా ఇన్‌ఛార్జ్‌గా గంజి చిరంజీవికి ఆ పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలోనే ఆర్కే అసంతృప్తికి గురై రాజీనామా చేసినట్లు సమాచారం.
రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడారు. "ఎమ్మెల్యే పదవికి, వైకాపాకు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. స్పీకర్ కార్యాలయంలో లేఖను అందజేశాను. దీన్ని ఆమోదించాలని స్పీకర్‌ను కోరా. రాజీనామాకు గల కారణాలను త్వరలో తెలియజేస్తా"అని ఆయన చెప్పారు.

## యువగళం విజయోత్సవ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్.



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 11:
తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ.. ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలేపల్లిలో జరగనుంది.తెదేపా జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కల్యాణ్‌తోపాటు బాలకృష్ణ ఈ సభకు హాజరుకానున్నారు. తెదేపా – జనసేన పొత్తు ప్రకటన చేసిన తర్వాత ఒకే వేదికపైకి చంద్రబాబు, పవన్ రానుండటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఇరుపార్టీల శ్రేణులతో పాటు అభిమానులు భారీ ఎత్తున సభకు తరలివస్తారని అంచనా.
విజయోత్సవ సభ నిర్వహణకు 14 ప్రత్యేక కమిటీలను తెదేపా నియమించింది. కమిటీలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు, సోమిరెడ్డి చంద్రమోహన్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రామానాయుడు, అయ్యన్న పాత్రుడు, గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, అనగాని సత్యప్రసాద్, ఆలపాటి, బండారు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.ఇప్పటికే యువగళం విజయోత్సవ సభకు బస్సులు కేటాయించాలని ఆర్టీసీ ఎండీకి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. ఈ నెల 20న భోగాపురంలో జరిగే విజయోత్సవ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు యువగళం విజయోత్సవ సభకు రవాణా సౌకర్యం కల్పించాలని అచ్చెన్న ఆర్టీసీ ఎండీని కోరారు. అన్ని డిపోల నుంచి అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు కేటాయించాలని లేఖలో తెలిపారు.

## వైసీపీ ఎమ్మెల్యేలకు షాక్...

సిట్టింగ్ ఎమ్మెల్యేలకు నో టికెట్.



4

## బాలినేనికి వైసిపి డోర్స్ క్లోజ్ అయినట్టేనా..?



## ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 11:
జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను ఉపసంహరిస్తూ 2019వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం దీనిపై సుదీర్ఘ విచారణ చేపట్టింది.
దీనిపై సోమవారం వెలువరించిన తీర్పులో ఆర్టికల్ 370ని రద్దు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో తీసుకున్న నిర్ణయం అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అలాగే పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టిపారేయలేం అని కూడా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల బెంచ్ తీర్పు నిచ్చింది. కేంద్ర నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 యుద్ధ నేపథ్యంలో కుదుర్చుకున్న తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని పేర్కొంది.జమ్మూ కశ్మీర్ కు సార్వభౌమాధికారం లేదని,భారత రాజ్యాంగమే ఫైనల్ అని స్పష్టం చేసింది. జమ్ము కశ్మీర్ రాజు నాడు దీనిపై ఒప్పందం చేసుకున్నారని సుప్రీం కోర్టు వివరించింది. ఆర్టికల్ 370 జమ్ముకశ్మీర్లో యుద్ధవాతావరణాన్ని సృష్టించిందని, కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయడం సరికాదని పేర్కొంది. అలాగే రాష్ట్రపతి అధికారాలను ప్రతిసారి న్యాయపరిశీలనకు తీసుకోవడం సాధ్యంకాదని సీజేఐ స్పష్టం చేశారు.కీలక తీర్పు వెలువడిన నేపథ్యంలో కశ్మీర్‌లో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. రెండు వారాలుగా కశ్మీర్ లోయలోని 10 జిల్లాల్లో భద్రతా ఏర్పాట్లపై పోలీసులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొందరు నాయకులను అదుపులోకి తీసుకోగా మరికొందరిని గృహనిర్బంధంలో ఉంచారు. ప్రజలను రెచ్చగొట్టేవారిపై చర్యలు తప్పవని స్థానిక పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## కెసిఆర్ ను పరామర్శించిన చంద్రబాబు.

3



# క్రీడమైదానలను ఏర్పాటు చేసి, పీఈటీ, కోచ్‌లను నియమించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్ర జరుగుతున్న క్రీడలను డివైఎఫ్ఐ గా స్వాగతిస్తున్నాం అలాగే సరైన మైదానాలు లేకుండా పిఈటిలు లేకుండా నిర్వహించడం సరైనది కాదని వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీలపోస్టులు భర్తీ చేసి ఆడుదాం ఆంధ్రను నిర్వహించాలని డిమాండ్.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర టోర్నీ విజయవంతం కావాలంటే ముందు గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు క్రీడమైదానలను ఏర్పాటు చేసి పిఈటీ, కోచ్ లను నియమించి, క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డివైఎఫ్ఐ అధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టరేట్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో అనేక చోట్ల క్రీడమైదానలు కబ్జాకు గురి అవుతున్నాయని వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడుదాం ఆంధ్ర టోర్నీలో ఇచ్చే సర్టిఫికెట్లుకు ఏ మాత్రం విలువ ఉండదని రిజిస్ట్రేషన్ క్రీడ సంఘాలతో సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన వారికి పెండింగ్ లో ఉన్న నగదు ప్రోత్సాహకాలు వెంటనే చెల్లించాలని కోరారు. క్రీడాకారులను క్రీడలకు దూరం చేసే పే%డ%ప్లే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో 50 రోజుల్లో మూడు లక్షల మ్యాచులు ఆడించడం ఏమాత్రం సాధ్యమవుతుందా అని అలాగే ఈ మ్యాచ్ లకు అంపైర్లుగా వాలంటీర్లను ట్రైనింగ్ ఇవ్వడం ఏంటి అంటూ అదే విధంగానే నియోజకవర్గాలలో 5250 మ్యాచ్లు చరపడానికి సరైన పీఈటీలు లేకపోవడం చాలా సిగ్గుచేటని అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో శాఖలో 1000 పోస్టులు ఉంటే వాటిలో 150 పోస్టులకు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేయటం ఇవి కాకుండా ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో ఖాళీగా ఉన్న వేల పీఈటీ పోస్టులు భర్తీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఇలాగా ఉంటే ఆడుదాం ఆంధ్ర ఏ విధంగా విజయవంతం అవుతుందని అలాగే కీడాకారులకు పోటీల పైన అవగాహన లేని అంపేర్లు ఉంటే న్యాయం ఎలా జరుగుతుందని తక్షణమే



పిఈటిల పోస్టులు భర్తీ చేసి ఆడుదాం ఆంధ్ర లో వారిని ఉపయోగించుకోవాలని అదేవిధంగా నే ఎక్కువగా క్రీడ మైదానాలు ఏర్పాటు చేయాలని పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి అసౌకేరానికి గురి కాకుండా సౌకర్యాలని కల్పించాలని క్రీడలో పాల్గొనే వారికి కిట్లు ఉచితంగా ఇవ్వాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. లేని పక్షాన నిరుద్యోగులుగా ఉన్న పీఈడిలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్ సాయి గోపాల్ పాల్గొన్నారు




# ఏపీ మున్సిపల్ వర్కర్ల సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్న.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 011:
ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈరోజు నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు నంద్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ లు తెలిపారు.అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ మరియు పర్మినెంట్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు స్కూల్ స్వీపర్సు డ్రైవర్స్ టాయిలెట్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికై ఈ నెల 27 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలన్నీ సమ్మెలోకి పోవడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చనిపోయిన వారి కుటుంబంలో 60 సంవత్సరములు దాటిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో శివరాముడు మస్తానయ్య మంగమ్మ మద్దయ్య లక్ష్మయ్య జయమ్మ ఎస్తేరమ్మ రాణి మద్దయ్యతోపాటు 100 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శిల్పా వారి కార్తీక వనభోజన మహోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
కార్తీక మాసం సందర్భంగా శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రథమ నంది దేవస్థానంవైస్సార్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నరు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి వారి సతీమణి నాగిని రవి సింగిరెడ్డి...కార్తీక వనభోజనం మహోత్సవంలొ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి కార్తీక మాసంలో నంద్యాల పట్టణంలోని మహిళలందరికీ శిల్పా సేవ సమితి ద్వారా కార్తిక వనభోజనాలు ఏర్పాటుచేసి మహిళలందరూ పండగ వాతావరణం లో ఒకే చోట చేరి ఆనందాన్ని పంచుకోవడం అదేవిధంగా మా కుటుంబ సభ్యులను వారి కుటుంబం సభ్యులుగా భావించడం ఎంతో సంతోషకరంగా ఉందని అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా ప్రథమనంది దేవస్థానం నందు నంద్యాల నియోజకవర్గంలోని



మహిళలందరికీ కార్తిక వనభోజనం ఏర్పాటు చేయడం జరిగిందని కార్తీక మాసంలో మహిళలందరూ భక్తిశ్రద్ధలతో దేవుడిని పూజిస్తుంటారని అలాగేసేవాసమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అప్పుడప్పుడు మహిళలకు ఆనందాన్ని ఇచ్చే విధంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలలో మా కుటుంబం గెలుపు ఓటములకు సంబంధం లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కొందరు ఎలక్షన్ల



సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పడం జరుగుతుందని ప్రజలు కూడా మంచి చేసేవారిని గుర్తుంచుకోవాలని మా కుటుంబంపై నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానిఅన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిస మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు పట్టణంలోని మహిళలు పాల్గొన్నారు

## 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలను ఘనంగా నిర్వహించిన నంద్యాల శాసనసభ్యులు శ్రీ శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు 11వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ ఎస్ఎండి తమిమ్ కో-ఆప్షన్ సభ్యులు సలామూలా, కో-ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అస్సదుల్లా మరియు గోపాల్ రాష్ట్ర అబ్జర్వర్ డి ఈరన్న స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి వి శివ కుమార్ , బత్తుల రవికుమార్ , ఎంఈఓ శ్రీనాథ్ , డాక్టర్ ఉదయ్ శంకర్ చిత్తలూరి రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి చక్కటి ఉపన్యాసం అందించారు.శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా తీసుకుని విద్యతోపాటు క్రీడ పోటీల్లో కూడా చక్కగా రాణించాలని క్రీడాకారులకు తెలియజేశారు. అంతేకాకుండా బడుబయట ఉండే విద్యార్థులు తిరిగి పాఠశాలలు చేర్పించే కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాతీయ స్థాయిలోనే ముందంజలో ఉందని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి ఆటల పోటీల నిర్వహణలో నంద్యాల జిల్లాని ముందంజలో ఉంచినందుకు నంద్యాల జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి వి శివకుమార్ ని ఎమ్మెల్యే అభినందించాడు. రాష్ట్ర పోటీలే కాకుండా జాతీయ పోటీలను జరపాలని ఆకాంక్షించారు, చివరిగా జాతీయ గీతాలపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు.




## స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే

అందులో భాగంగా ఈరోజు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్నిజడ్పీ సీఈవో సుబ్బారెడ్డి గారు, ఐసిడిఎస్ పిడి లీలావతి, సోషల్ వెల్ఫేర్ డి డి చింతామణి తదితరులు. ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి సి సి డిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్ గారు , రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్11:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కోసం తలం కేటాయించాలని కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిని దళిత సమైక్య రాష్ట్ర నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఆంధ్రప్రదేశ్ దళితసమాఖ్య, నాయకులు కలిసి, డాక్టర్. బి .ఆర్ .అంబేద్కర్ భవన కొరకు స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా జిల్లా హెడ్ క్వార్టర్ ,గ్రూప్ వన్ ,గ్రూప్ టూ, బ్యాంక్ ,ఇతర కోచింగ్ లకు జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు కోచింగ్ కొరకు నంద్యాల పట్టణంలో ఉంటున్నారు. నంద్యాల పట్టణంలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ కి మెమొరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడిఎస్ .రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము పాలెం శ్రీనివాస్ బీజిల్లా అధ్యక్షులు పి. కృష్ణబీ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్‌బీ కార్యదర్శి జాన్సన్ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యుడు జీవన్ రాజ్ పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలో చాలా వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫంక్షన్ హాల్ కోసం స్థలాలు కేటాయించారు, షెడ్యూల్ కులాలు కూడా స్థలాలు కేటాయించి నిర్మాణం చేపట్టాలని, జాయింట్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# బిసి హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్ కేటాయించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ సంక్షేమ హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్ కేటాయించాలని ఒక్కొక్క వార్డెన్ కు గాను 2.3 హాస్టల్ కేటాయించడం దారుణమని దీనివల్ల విద్యార్థులు తల్లి లేని బిడ్డల ఉంటున్నారు. మరి కొంతమంది వార్డెన్ లు వారానికి సరిపోయే సరుకులను కూరగాయలను అక్కడ ఉంచి కేవలం వారానికి రెండు




రోజులు మాత్రమే హాస్టల్ కు వెళ్తున్నారు. అక్కడ ఉన్నటువంటి వంట మనుషులకు నెలకు 2000 నుంచి 3000 అదనంగా ఇచ్చి పెత్తనదారుల్లాగా ఉంచుతున్నారు కావున విద్యార్థులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఇంచార్జ్ లను వెంటనే తొలగించాలని రెగ్యులర్ వార్డులను కేటాయించాలని మేము డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తుఫాను కరువు నష్టాలను జాతీయ విపత్తులుగా పరిగణించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
నంద్యాల జిల్లాలో డోను ప్యాపిలితో పాటు పది కరువు మండలాలుగా ప్రకటించాలని ఈనెల 14 తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన లను జయప్రదం చేయండి.

రాష్ట్రంలో తుఫాను కరువు నష్టాలను జాతీయ ఇపత్తులుగా పరిగణించాలని నంద్యాల జిల్లాలో డోన్ ప్యాపిలి లతోపాటు గుర్తించిన పది కరువు మండలాలగా ప్రకటించాలని కోరుతూ ఈనెల 14వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ. సిపిఎం.




# జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం.

**-నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు సుందర్, చందు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:
జనసేనపార్టీ పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారినీ విశాఖ పట్టణంలో హొటల్ నుంచీ బయటకు పోనివ్వకుండా పోలీసులు నిర్భందిచడాన్ని, అలాగే అరెస్ట్ చేయడాన్ని నంద్యాల జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నమని జనసేన నాయకులు రాజమడుగు సుందర్, చందు, స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విశాఖపట్టణం ఎంపీ నిర్మిస్తున్న ఒక అపార్ట్మెంట్ కు వాస్తు ప్రకారం రోడ్డు ఉండకూడదని, టైకూన్ జంక్షన్ రోడ్ మూసివేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ వైసీపీ ప్రభుత్వం లో కొత్తగా రోడ్లు వేయలెరని, ఉన్న రోడ్లను మూసివేస్తే ఏలా అనీ, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే వైసీపీ పార్టీనీ బంగాళాఖతంలో కలుపుతారని తెలిపారు. ప్రజాసమస్యలపై ప్రతిపక్ష పార్టీలు పోరాటం చెస్తే పోలీసుల ద్వార అడ్డుకోవాలని చూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదనీ తెలిపారు..ఈ కార్యక్రమంలో కోట వీధి జనసేన నాయకులు గురు, బాబా ఫక్రుద్దీన్, సంజీవ రాయుడు ,శ్రవణ్, చిన్న సుబ్బు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 100 కోట్లతో అడ్వకేట్ వెల్ఫేర్ స్కీమ్. సీఎం జగన్


'వైఎస్సార్ లా నేస్తం రెండో విడతలో 2,807 మంది అడ్వొకేట్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు ఈరోజు మంచి చేస్తూ దాదాపు 8 కోట్లు బటన్ నొక్కి ఒక్కొక్కరికి 30 వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం. ఈ నాలుగేళ్లలో మొత్తంగా వైయస్సార్ లా నేస్తం ద్వారా 6,069 మంది జూనియర్ అడ్వొకేట్లకు మంచి జరిగిస్తూ మనందరి ప్రభుత్వం ఖర్చు చేసిన అమౌంట్ రూ.49.51 కోట్లు. ఇటువంటి అడ్వొకేట్లకు వాళ్ల ఇనీషియల్ స్టేజ్‌లో నిలదొక్కుకొనేందుకు ప్రభుత్వం మంచి చేస్తూ అడుగులు ముందుకేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా వాళ్ల ప్రొఫెషన్‌లో వాళ్లు నిలదొక్కుకోవడం, తర్వాత ఇదే మంచిని జ్ఞాపకం ఉంచుకొని పేదవాళ్ల పట్ల అదే ఔదార్యం చూపించే మంచి సంస్కృతికి మనం చేసే ఈ కార్యక్రమం మంచి ముందడుగు అవుతుంది' అని అన్నారు.

న్యాయవాదుల కోసం వైఎస్సార్ లా నేస్తంతో పాటు రూ.100 కోట్లతో అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును స్థాపించామని సీఎం జగన్ అన్నారు. 'అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో, లా సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ ఇద్దరూ సభ్యులుగా ఆ ట్రస్టులో ఉంచుతూ రూ.100 కోట్లు కేటాయింపు చేశాం. ఆ కేటాయింపు వల్ల కోవిడ్ సమయంలో వీళ్లందరికీ చాలా మంచి జరిగింది. వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం తరఫున వేగంగా అడుగులు పడ్డాయి. 643 మందికి కోవిడ్ సమయంలో వీళ్ల కుటుంబాలకు రూ.52 లక్షలు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇబ్బందుల్లో ఉన్న అడ్వొకేట్స్‌ను ఆదుకుంటూ 7,733 మందికి రూ.11.56 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. మరో 14,848 మంది అడ్వొకేట్లకు మెడిక్లెయిమ్ పాలసీ కింద రూ.11.41 కోట్లు చెల్లించడం జరిగింది. రూ.25 కోట్లు ఈ ఫండ్ నుంచి ఇచ్చి అడ్వొకేట్ కమ్యూనిటీకి తోడుగా నిలబడగలిగింది' అని సీఎం పేర్కొన్నారు.

న్యాయవాదులను ఉద్దేశించి సీఎం జగన్ మాట్లాడుతూ ఇవన్నీ మనసు పెట్టి, మంచి జరగాలని మనసారా ఆలోచన చేసి చేయగలిగాం. నా పాదయాత్రలో నా దగ్గరకొచ్చి వీళ్లంతా వినపతిపత్రం ఇచ్చినప్పుడు మాట ఇచ్చాను. మాట ఇచ్చిన మేరకు వాళ్లందరికీ తోడుగా ఉంటూ అడుగులు వేయడం, ఈ నాలుగు సంవత్సరాలుగా చేయగలిగాం అని సంతోషంగా చెబుతున్నా. ఒక స్నేహితుడిగా, ఒక అన్నగా ప్రతి అడ్వొకేట్‌కు నా తరఫున ఒకే ఒక రిక్వెస్ట్. ప్రభుత్వం ఏ రకంగా మీకు తోడుగా నిలబడుతోందో, పేద వాడి పక్షాన మీరు కూడా అంతే ఔదార్యం చూపిస్తూ, మంచి చేసే విషయంలో మానవతాదృక్పథం చూపించాల్సిందిగా ప్రతి అడ్వొకేట్ సోదరుడిని, చెల్లెమ్మను ప్రభుత్వం తరఫున మీ అన్నగా, మీ అందరికీ మంచి స్నేహితుడిగా అభ్యర్థిస్తున్నా. దేవుడి దయతో మీ అందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ, ఇంకా మంచి చేసే అవకాశాలు, పరిస్థితులు రావాలని మనసారా ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం' అని అన్నారు.

# డాక్టర్ మధుసూదనరావుకు జాతీయస్థాయి లైఫ్ టైం అచీవ్ మెంట్ పురస్కారం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:



భారత దేశ చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం , నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ చిత్తులూరి మధుసూదనరావు కు జాతీయస్థాయి జీవన సాఫల్య పురస్కారం ( లైఫ్ టైం అచీవ్ మెంట్ పురస్కారం) ప్రకటించింది. భారత దేశ చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నందు కోల్వాడ్కర్, కార్యదర్శి డాక్టర్ కౌశల్ షేథ్ ఈ పురస్కారాన్ని ప్రకటిస్తూ డాక్టర్ మధుసూదనరావు చేసిన వైద్య సేవలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తమ సంఘం యొక్క జాతీయస్థాయి అత్యున్నత పురస్కారాన్ని అందజేస్తున్నామన్నారు. డాక్టర్ మధుసూదన రావు గత మూడు దశాబ్దాలకు పైగా ప్రతి ఏటా పేదలకు ఉచిత శస్త్ర చికిత్సల నిర్వహణతో పాటు, పేద విద్యార్థులకు వడ్డీ రహిత రుణాల పంపిణీ, హిందూ స్మశాన వాటికల అభివృద్ధి, కళా క్రీడల అభివృద్ధి కోసం చేసిన కృషికి ఈ పురస్కారం అందిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పురస్కారాన్ని జనవరి ఐదవ తేదీ బెంగళూరులో నాలుగు వేల మంది చెవి ముక్కు గొంతు వైద్యులతో నిర్వహించనున్న జాతీయ సదస్సులో అందజేస్తారు. ఈ జాతీయ అత్యున్నత పురస్కారం ప్రకటించిన సందర్భంగా డాక్టర్ మధుసూదనరావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ పాస్ట్ ప్రెసిడెంట్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ, డాక్టర్ పనిల్ , సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు అభినందనలు తెలిపారు.

# కౌన్సిలర్స్ కేరళ టూర్ ను బాయ్ కాట్ చేసిన కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్.

### -ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టర్ కు పిర్యాదు.

### - ప్రజా సమస్యల పరిష్కరించడానికి డబ్బులు లేవంటారు కానీ టూర్లకు మాత్రం డబ్బులు ఉన్నాయా?

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్11:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప,గడప ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టరుకు పిర్యాదు చేస్తున్నట్లు స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ పేర్కొన్నారు.కౌన్సిలర్స్ అందరూ ఈ రోజు కేరళా కు వెళుతున్న వినోద యాత్రను బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాగిస్తున్న గడప,గడప కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.12 వార్డులో గడప,గడప ప్రభుత్వ కార్యక్రమం కు పిలువకపోవడం,సమాచారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు.ప్రజలచేత ఎన్నుకోబడిన నన్ను పిలువకపోడం ప్రజలను అవమానించినట్లే అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు జగనన్న సురక్ష,ఆరోగ్య సమస్యలకు సంభందించిన కార్యక్రమాలకు ఫోన్ చేసి పిలవడంతో నా బాధ్యతగా అన్ని కార్యక్రమాలు విజయవంతం చేశానని అన్నారు.ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమాల్లో పాల్గొనడం నా బాధ్యత అధికారులు పిలువాకపోవడం బాధాకరం అన్నారు.అధికారులు పిలువకపోవడానికి ప్రధాన కారణం నా వార్డులో సమస్యలు ఎక్కువ వుండడం అన్నారు.వార్డులో కోట్లు విలువచేసే భవనాలు కట్టుకోవడానికి అనుమతులు ఇస్తారు కానీ,రోడ్లు వేయరు,కాల్వలు నిర్మించరు అన్నారు.కౌన్సిల్ లో నాంకే వాస్తి గా అభివృద్ధికి టెండర్లు ఒకే చేసినా పనులు జరగవని ఆరోపించారు. లక్షల ఆదాయం వచ్చే టౌన్ హాల్ నిరాదరణకు గురవుతుంది అని కౌన్సిల్ లో పలు మార్లు ప్రస్తావించినా ఫలితం లేదన్నారు.ఎన్టీఆర్ కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తే నాలుగు రెట్లు ఆదాయం వస్తుందని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.సమస్యలు పరిష్కారానికి జవాబు చెప్పవలసి వస్తుందని గడప,గడప కార్యక్రమానికి పిలువకపోవడంతో అధికారులపై



కలెక్టర్ పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.ప్రోటోకాల్ పాటించని అధికారుల తీరుకు నిరసనగా కౌన్సిలర్స్ అందరూ సాలిడ్ వేస్ట్,అభివృద్ధి పై అవగాహన కోసం కేరళా కు వెళ్ళే విజ్ఞాన యాత్ర బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు.కళ్లముందే కనిపిస్తున్న సమస్యలు పరిష్కరించలేకపోతున్న అధికారులు ఎక్కడో అభివృద్ధి నీ చూసి అభివృద్ధి చేస్తారు అనడం నవ్విపోదురు అన్నారు.

# పోలీసు స్పందనకు 71 ఫిర్యాదులు.

### -స్పందన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

### -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి




నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 71 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో ఎక్కువగా అత్తరింటి వేదింపులు,అన్నదమ్ముల ఆస్థితగాదాలు ,సివిల్ ఫిర్యాదులు మొదలగునవి

1) నేను సంపాదించుకొన్న ఆస్థికి సంబందించిన పత్రాలను,బంగారం,ఒరిజినల్ ఐడి కార్డ్స్ దొంగిలించి నా సంతకాన్ని ఫోర్జరీ చేసి నా ఆస్థిని వేరే వారికి అగ్రిమెంట్ చేసిన గజ్జల.మోహన్ కిషోర్,గజ్జల.పవన్ కల్యాణ్,ఆకుమల్ల.రాజేంద్ర ప్రసాద్,జగన్ మోహన్ రావ్,సాయిక్రిష్ణ, ఓబులేసు మొదలగు వారిపై చర్యలు తీసుకోని నాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన గజ్జెల.శ్రీనివాసులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2) రంగస్వామి అను వ్యక్తి నాకు పి ఈ టి జాబ్ ఇప్పిస్తానని 2 లక్షల రూపాయలను తీసుకొని నకిలీ ఉధోగ పత్రాలు ఇచ్చి నన్ను మోసం చేశాడని ఇప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నడని నాకు న్యాయం చెయ్యండని కోవెలకుంట్ల గ్రామానికి చెందిన తలారి.మధుసూదన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు భోజన వసతి ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు ,స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ ,నంద్యాల తాలూకా సీఐ దస్తగిరి బాబు,సి ఐ సూర్యమౌళి, ఎస్పై లు హరినాథ్ రెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిండా ముంచిన జగన్ సర్కార్.




### -ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: విద్యా, శాశ్వత ఉపాధి హక్కులకై పోరాడాలిరాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా, ఆటాడుకుందాం అంటూ నిరుద్యోగ యువతను జగన్ ప్రభుత్వం మోసం చేస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి శంకర్ , పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు రఫీ విమర్శించారు సోమవారం నంద్యాల పట్టణంలో ప్రవేట్ జూనియర్ కళాశాల నందు ప్రగతిశీల యువజన సంఘం పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షత ప్రగతిశీల యువజన సంఘం నాయకులు ఆనంద్ అధ్యక్షత నిర్వహించారు.

ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన శంకర్,రఫీ, చౌడప్ప మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావాజలంతో నింపడానికే నూతన జాతీయ విద్యావిధానం -2020 తెచ్చిందని అన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం, మొఘలుల చరిత్ర, భగత్ సింగ్ చరిత్ర, పీరియాడిక్ టేబుల్ వంటి చారిత్రక, సైన్స్ పాఠ్యంశాలను తొలగించి, రామాయణం, మహాభారతం వంటి పుక్కిట పురాణాలను విద్యార్థుల మెదళ్ళలోకి చొప్పించడానికి చూస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 1100 కు పైగా ఉన్న యూనివర్సిటీలను సంక్షోభంలోకి నెడుతున్నారని, యూనివర్సిటీలను అగ్రకుల ఆగ్రహారాలుగా మార్చారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోయిందని అన్నారు. మరోప్రక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరిస్తూ, దేశాన్ని ఆదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు కట్ట బెడుతున్నారని అన్నారు. మోదీ అడుగుజాడల్లో రాష్ట్రంలో జగన్ సర్కార్ నడుస్తున్నదని అన్నారు. కేజీ టు పీజీ వరకూ విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. ప్రపంచబ్యాంకు షరతులకు లొంగి పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ను దూరం చేసే 77 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల గోడు పట్టడం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం డియస్సి వేస్తామని, జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతకు ద్రోహం చేసిందని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా డి యస్సి ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. సుమారు 5 లక్షల మంది డియస్సి కోసం ఎదురు చూస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ప్రపంచబ్యాంకు షరతులకు తలోగ్గి పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులతో ఆటలుమాని ఇప్పటికైనా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. శాస్త్రీయ విద్యా సాధన కోసం, శాశ్వత ఉపాధి హక్కులకై పోరాడాలని విద్యార్థులకు గనిరాజు పిలుపునిచ్చారు.

భారత జాతీయోద్యమంలో విద్యార్థి, యువజనులు క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని కూడా అర్ధం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ప్రగతిశీల యువజన సంఘం నంద్యాల పట్టణ కన్వీనర్ బి.ఆనంద్, కో కన్వీనర్ గా రమణ, మరియు ఐదు మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# కెసిఆర్ ను పరామర్శించిన చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ డిసెంబర్ 11:

హైదరాబాద్ సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను చంద్రబాబు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నానని చంద్రబాబు తెలిపారు.కేసీఆర్ కోలుకోవడానికి 6 వారాల సమయం పడుతుందని చెప్పారన్నారు. కేసీఆర్ తొందరగా కోలుకోలుకొని.. ప్రజాసేవలోకి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. అప్పుడప్పుడు కొన్ని దురదృష్టకర ఘటనలు జరుగుతుంటాయని చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్‌ను పరామర్శించారు.

ఇటీవలే కేసీఆర్‌కు తుంటి మార్పిడి శస్త్ర చికిత్స చేశారు వైద్యులు. ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో జారిపడటంతో కేసీఆర్ ఎడమ తుంటికి తీవ్ర గాయమైంది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు.

వైద్యులు కేసీఆర్‌కు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం కేసీఆర్ ఆస్పత్రిలోనే ఉంటూ కోలుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు రాజకీయ నాయకులు ఆసుపత్రికి వచ్చి కేసీఆర్ ను పరామర్శిస్తున్నారు.

# స్పందన విజ్ఞప్తుల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోండి.

## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 11:
స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 14న కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జరిగిన నష్ట వివరాలపై సంపూర్ణ నివేదికలు సిద్ధం చేసి కేంద్ర బృందానికి వివరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు కాలేజీ, విద్యాసంస్థల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ జిఈఆర్ 100% సర్వేపై పూర్తిస్థాయి దృష్టి పెట్టి బడీఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

నంద్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని ఈ మేరకు జిల్లా అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరింత ఉత్సాహంతో పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఇకనుండి ప్రతి సోమవారం రెండు డిపార్ట్మెంట్లు ప్రజలు అసంతృప్తి చెందిన అంశాలు, రీఓపెన్ అయిన కేసులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం - స్పందన ఈకేవైసీ పై శాఖల వారీగా వారం వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. వేలిముద్రలు,ఐరిష్ పడని వారికి సంబంధిత ఎంపీడీవో, తాసిల్దార్ నుండి డేటా కలెక్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

1)శిరివెళ్ల మండలం గోవిందపల్లే గ్రామ వస్త్వ్యరాలు చిన్న కాంతమ్మకు శిరివెళ్ళ మండలం చెన్నూరు గ్రామం లో సర్వే నంబర్ 488బి లో 5.05 ఎకరాల పొలం మొత్తం 22%ూా% క్రింద కలదని... 1986 సంవత్సరం నుండి నా ఆధీనంలో ఉన్నట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని... అన్ని ఆధారాలు పరిశీలించి 22%ూా% నుండి వెసులుబాటు కల్పించవలసినది గా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.


2) పాణ్యం మండలం మద్దూరు గ్రామానికి చెందిన వర ప్రసాద్ కు తన పొలం లో సర్వే నంబర్ 418/1%ఎ%,418/2 లో 2.25 ఎకరాల మిరప పంట చేతికి వచ్చేసరికి సోలార్ వారు పెద్ద లైన్ కరెంట్ పోల్ వేసే ప్రయత్నం చేయడం వల్ల మిరప కొమ్మలు విరిగి పోయాయి సుమారుగా 5 లక్షలు నష్టం కలిగిందని నాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) నందికొట్కూరుకు చెందిన మద్దిలేటి కి నందికొట్కూరు పొలిమేర లో సర్వే నంబర్ 196 లో 2 ఎకరాల పొలం కలదని.. దానిని మా పెద్దల నుండి సాగు చేస్తున్నారు కానీ మాకు ఆ పొలం పట్టాదారు పాసుపుస్తకాలు,ఆన్లైన్లో లేదని ఆ పొలం మా పేరు మీద ఆన్లైన్లో మరియు పట్టాదారు పాసుపుస్తకాలు చెయ్యాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 159 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు



# అంగరంగ వైభవంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా లక్షల బిల్వాచన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది అని అభిషేక అర్చకులు రాచకొండ మురళీకృష్ణ శర్మ, ప్రధాన అర్చకులు క్రిష్ణగిరి సురేష్ శర్మలు తెలిపారు. నంద్యాల పట్టణంలోని కోటవీధుల వెలసిన శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసంలో మహాశివరాత్రి అంతటి పర్వదినమైన మాస శివరాత్రి సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాతకాల సమయమున స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకము మరియు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి ఐదు రకాల ద్రవ్యరాలతో పంచామృతాభిషేకము నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ బ్రహ్మానందం ఈశ్వర స్వామి వారికి లక్ష బిల్వాచనా కార్యక్రమం అదేవిధంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తాదులచే ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న సమయంలో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. లక్ష బిల్వర్చన కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసినందుకు ఆలయ చైర్మన్ కోలా నాగభూషణం, ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో వైఎస్సార్ లా నేస్తం ద్వారా 98 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.29.40 లక్షల లబ్ది

**- బటన్ నొక్కి న్యాయవాదుల ఖాతాల్లో నగదు జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**- ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోండి. -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 11:
కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించి యువ న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడే వరకు జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ లా నేస్తం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన 2,807 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేలు రూపాయలు చొప్పున 2023-24 సంవత్సరానికి రెండవ విడత ఆర్థిక సాయంగా జూలై 2023 నుండి డిసెంబరు 2023 ఆరు నెలలకు గాను రూ.30 వేలు చొప్పున రూ.7.98 కోట్లు వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నగదు జమ చేసే కారక్రమాన్ని కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్కెట్ఫడ్ చైర్మన్ పి..పి.నాగిరెడ్డి, నందికొట్కూరు శాసన సభ్యులు తోగూరు ఆర్థర్, ఏపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి జూనియర్ అడ్వకేట్ లు తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వైయస్సార్ లా నేస్తం పథకం కింద రాష్ట్రంలో అర్హులైన 2,807 మంది జూనియర్ న్యాయవాదులకు




7.98 కోట్ల ఆర్థిక సహాయం ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వృత్తిపరంగా యువ న్యాయవాదుల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 98 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు రు. 5 వేల చొప్పున 29.40 లక్షల రూపాయల ఆర్థిక సహాయ పంపిణీని నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గానికి సంబంధించి 18 మంది లాయర్లకు రూ.5.40 లక్షలు, బనగానపల్లె నియోజకవర్గంలో 18 మందికి రూ.5.40 లక్షలు, డోన్ నియోజకవర్గంలో 15 మందికి రూ.4.50 లక్షలు, నందికొట్కూరు నియోజకవర్గంలో ఇద్దరికి రూ.60,000 లు, నంద్యాల నియోజకవర్గంలో 37 మందికి రూ.11.10 లక్షలు, పాణ్యం నియోజకవర్గంలో ఒకరికి రూ.30,000 లు, శ్రీశైల నియోజకవర్గంలో 7 మందికి రూ.2.10 లక్షలు చొప్పున మొత్తం 98 మంది యువ లాయర్ల కు రూ.29.40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారు.

అనంతరం లబ్ది పొందిన యువ లాయర్ల కు 29.40 లక్షల విలువ గల చెక్కును అతిథులు అందచేశారు.

# వైసీపీ ఎమ్మెల్యేలకు షాక్... సిట్టింగ్ ఎమ్మెల్యేలకు నో టికెట్.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 11:
గ్రేటర్ విశాఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి రాజీనామా చేశారు.వైఎస్ఆర్సీపీకి గుడ్బై చెప్పారు. వ్యక్తిగత కారణాలతో తాను రాజీనామా చేస్తోన్నట్లు తెలిపారు.

సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడే దేవన్ రెడ్డి. 2019 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా పవన్ కల్యాణ్నే మట్టి కరిపించిన పేరును సాధించారు నాగిరెడ్డి. భారీ మెజారిటీతో పవన్ను ఓడించి, జెయింట్ కిల్లర్గా గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం ఆయన కుమారుడు దేవన్ రెడ్డిని కోఆర్డినేటర్గా అపాయింట్ చేసింది వైసీపీ.

ఇప్పుడాయన రాజీనామా చేయడం కలకలం రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గం టికెట్ను యాదవ సామాజికవర్గానికి చెందిన నాయకుడికి కేటాయించాలంటూ వైఎస్ఆర్సీపీ అగ్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. తనకు గానీ, తన తండ్రికి గానీ టికెట్ దక్కే అవకాశం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

ఈ పరిణామాల మధ్య- వైఎస్ఆర్సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. అప్పటికప్పుడు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గానికి కొత్త ఇన్ఛార్జీని ప్రకటించారు. మంత్రి గుడివాడ్ అమర్నాథ్ను గాజువాక పార్టీ కోఆర్డినేటర్గా నియమించారు.

మంత్రి గుడివాడ అమర్నాథ్ సొంత నియోజకవర్గం విశాఖ పొరుగునే ఉన్న అనకాపల్లి. 2019 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అనకాపల్లి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పీలా గోవింద సత్యనారాయణను 8,000లకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. అనంతరం జగన్ కేబినెట్లో ఐటీ, పరిశ్రమల మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తోన్నారు.

విశాఖపట్నం జిల్లా రాజకీయాలపై గుడివాడ అమర్నాథ్కు మంచి పట్టు ఉంది. పైగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడం వల్ల గాజువాకలో ఆయన అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్టే. దీన్ని బట్టి చూస్తే తిప్పల నాగిరెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కకపోవచ్చని తెలుస్తోంది. వైసీపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. పదకొండు నియోజకవర్గాలకు సంబంధించి మార్పులు చేశారు. పదకొండు నియోజకవర్గాల ఇన్ఛార్జులను మారుస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు.మంత్రులకు కూడా స్థానం కల్పించారు. ఎన్నికల సమయంలో జగన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎమ్మెల్యేలపై అసంతృప్తులు ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.

01. పత్తిపాడు – బాలసాని కిషోర్
02. కొండేపి – ఆదిమూలం సురేష్
03. చిలకలూరిపేట – రాజేష్ నాయుడు
04. గుంటూరు పశ్చిమ – విడదల రజని
05. తాడికొండ – సుచరిత
06. వేమూరు – వరికూటి అశోక్బాబు
07. సంతనూతలపాడు – మేరుగ నాగార్జున
08. మంగళగిరి – గంజి చిరంజీవి
09. అద్దంకి – పాణెం హనిమిరెడ్డి
10. గాజువాక – రామచంద్రరావు
11 రేపల్లె – గణేష్ లను ఇన్చార్జిలుగా సీఎం జగన్ మోహన్ రెడ్డి నియమించారు.

# బాలినేనికి వైసిపి డోర్స్ క్లోజ్ అయినట్టేనా..?

ఆంధ్ర ప్రగతి ప్రకాశం డిసెంబర్ 11:
వచ్చే ఎన్నికల్లో బాలినేని శ్రీనివాసులరెడ్డికి వైసీపీ టికెట్ ఇస్తుందా ఇవ్వదా..? ఇటీవల జరిగిన వరుస పరిణామాల నేపథ్యంలో ఆయనకు ఈసారి టికెట్ దక్కక పోవచ్చనే విషయం తేలిపోయింది.ఆ పార్టీలోని నేతలే ఈ ప్రచారం మొదలు పెట్టారు. మంత్రి పదవి పోయిన తర్వాత బాలినేని వ్యాఖ్యలు, ఆయన్ను సీఎంఓ కార్యాలయానికి పిలిపించి బుజ్జగించడం, ఆ తర్వాత మళ్లీ కొన్నిరోజులకు బాలినేని నోరుజారడం.. ఇవన్నీ మామూలుగా మారిపోయాయి. కానీ ఈసారి పరిస్థితిలో మార్పు వచ్చింది. బాలినేని తాజాగా నోరుజారారు. మంత్రిగా ఉన్నప్పుడు తాను కలెక్షన్లు చేపట్టేవాడినని తనే ఒప్పుకున్నారు. తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ కాశానని కూడా చెప్పారు. జగన్ గెలవాలని తమకు ఉందని, కానీ తమపై అలాంటి ప్రేమ జగన్ కు ఉందో లేదో తెలియదన్నారు. దీంతో మరోసారి ఆయనకు సీఎంఓ కార్యాలయం నుంచి పిలుపొచ్చింది. కానీ ఈసారి అక్కడికి పిలిపించుకోలేదు, ఫోన్ లోనే కాస్త గట్టిగా క్లాస్ పీకారని తెలుస్తోంది. దీంతో ఆదివారం ప్రెస్ మీట్ పెట్టిన బాలినేని.. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. మరోసారి జగనే సీఎం అవుతారని చెప్పారు.

గతంలో బాలినేని వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడల్లా ఆయన్ను తాడేపల్లికి పిలిపించేవారు. కానీ ఈసారి ఫోన్ వచ్చింది కానీ, పిలుపు రాలేదు. అంటే బాలినేనికి అంత సీన్ ఇవ్వాల్సిన అవసరం లేదని అధిష్టానం ఫిక్స్ అయింది. అదే సమయంలో ఆ ఫ్రస్టేషన్ అంతా తర్వాతి రోజు ప్రెస్ మీట్ లో చూపించారు బాలినేని. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడూ ఇంత ఘాటుగా ఆయన స్పందించలేదు. ఇప్పుడు అవసరం లేకపోయినా స్పందించేసరికి ఆయనకు ఏ స్థాయిలో డోస్ పడిందో అర్థమవుతోంది.

గతంలో బాలినేని ఎప్పుడూ పెద్దగా వార్తల్లోకెక్కేవారు కాదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన వ్యవహారంలో మార్పు వచ్చిందని అంటున్నారు. రెండోసారి ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడంతో బాలినేని అలిగారు. ఆయన అలకకు అదే ప్రధాన కారణం. ప్రకాశం జిల్లానుంచి ఆదిమూలపు సురేష్ కి రెండోసారి అవకాశం ఇవ్వడంతో ఆయన మరింత ఇదైపోయారు. అప్పటినుంచి ఆయన అలగడం, అధిష్టానం బుజ్జగించడం సహజమైపోయింది. ఆ తర్వాత తరచూ ఆయన వార్తల్లోకెక్కుతున్నారు.

వైవీ సుబ్బారెడ్డికి సీఎం జగన్ ప్రాధాన్యత ఇవ్వడం కూడా బాలినేనికి ఇష్టం లేదు. ఆయన ఒంగోలులో తన వ్యతిరేక వర్గాన్ని చేరదీస్తున్నారనేది బాలినేని ప్రధాన ఆరోపణ. కానీ జగన్ వైవీకి ప్రాధాన్యత తగ్గించలేదు. టీటీడీ చైర్మన్ గా తప్పుకున్నాక వైవీకి ఉత్తరాంధ్ర బాధ్యతలు అప్పగించారు. దీంతో బాలినేని మరింత నొచ్చుకున్నారు.

ఇటీవల ప్రకాశం జిల్లాలో కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో బాలినేని అనుచరులు టార్గెట్ అయ్యారు. అధికార పార్టీలో ఉండి కూడా తన అనుచరులను రక్షించుకోలేకపోయానని ఆయన బాధపడ్డారు. అక్కడినుంచి మరో ఎపిసోడ్ మొదలైంది. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూనే తన కొడుకు రాజకీయ భవిష్యత్ కోసం బాలినేని ప్రణాళికలు రచించారు. కానీ పార్టీలో కింది స్థాయి నాయకత్వం ఆయనకు సహకరించడంలేదు. పైగా జిల్లా మొత్తం బాలినేని పెత్తనం కోరుకుంటున్నారు. గతంలో ఇన్ చార్జ్ పదవి ఇచ్చినా వద్దని, ఇప్పుడు జిల్లా కావాలంటే ఎలా అని అధిష్టానం ప్రశ్నిస్తోంది. ఈ దశలో బెట్టింగ్ వ్యాఖ్యలు మరింత కలకలం రేపాయి. దీంతో బాలినేని మరోసారి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఆయన వివరణ ఇచ్చుకున్నా కూడా అధిష్టానం మాత్రం కాస్త కఠినంగానే ఉండే అవకాశముంది. వచ్చే ఎన్నికల్లో బాలినేని కుటుంబానికి వైసీపీ నుంచి టికెట్ దక్కే అవకాశాలు లేవని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు.